బావిలో పడి యువకుడి మృతి

మద్యానికి బానిసయ్యాడని పోలీసుల వెల్లడి



మన తెలంగాణ/మర్పల్లి: మర్పల్లి మండల కేం ద్రంలో బావిలో పడి యువకుడు మృతి చెందిన ఘటన జరిగింది. మర్పల్లి పోలీసు లు తెలిపిన వివరాల ప్రకా రం.. మర్పల్లి గ్రామానికి చెందిన ఫుల్ మద్ది శ్రీకాంత్ (32) మద్యానికి బానిసై వింతగా ప్రవర్తించేవాడు. అప్పుడప్పుడు 'నేను చనిపోతాను' అని చెప్పేవాడని పోలీసులు తెలిపారు. నవంబర్ 19న ఉదయం సుమారు 5 గంటల సమయంలో మద్యం మత్తులో శ్రీకాంత్ అరుచుకుంటూ బయటకు వచ్చాడు. కొద్దిసేపటికి బావిలో శబ్దం వినిపించడంతో శ్రీకాంత్ తల్లి నరసమ్మ బావిలోకి వంగి చూడగా అతడిని గుర్తించింది. చుట్టుపక్కల వారికి సమాచారం ఇవ్వడంతో గజ ఈతగాళ్లను రప్పించి శ్రీకాంత్‌ను బయటకు తీశారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు పోలీ సులు తెలిపారు. తన కుమారుడి మృతిపై ఎలాంటి అనుమానం లేదని నరసమ్మ పేర్కొన్నట్లు సమాచారం.

బోరు నీరు వృథా

రూ.5 వేల జరిమానా ప్రకటించిన అధికారులు



మన తెలంగాణ/మొయినాబాద్: హిమాయత్‌నగర్ వార్డులో ప్రజల తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన బోరు నుంచి నీరు వృథాగా పోతున్నా సంబం ధిత మున్సిపల్ అధికారులు స్పందించడం లేదని స్థాని కులు ఆరోపించారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడా లని సూచించే మున్సిపల్ అధికారులు తమ బాధ్యతను విస్మరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంట్లో ఎవరైనా నీటిని వృథా చేస్తే రూ.5 వేల జరి మానా విధిస్తామని మున్సిపల్ కార్యాలయం ప్రకటించిందని స్థానికులు తెలి పారు. అధికారులు స్పందించకపోవడంతో వేల లీటర్ల తాగునీరు వృథాగా పోతుంటే ఆ జరిమానా ఎవరికి విధించాలని, నిబంధనలు ప్రజలకే వర్తి స్తాయా.. అధికారులకు వర్తించవా అని వారు ప్రశ్నించారు. హిమాయత్‌నగ ర్‌లో బోరు నుంచి నీరు వృథాగా ప్రవహిస్తున్న దృశ్యాలను స్థానికులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. ప్రజలకు జరిమానాల పేరుతో హెచ్చరికలు జారీ చేసే అధికారులు, ప్రభుత్వ నీరు వృథా అవుతున్న విషయంపై ఎందుకు మౌనం వహిస్తున్నారో సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలకు ఒక న్యాయం.. అధి కారులకు మరో న్యాయమా అని స్థానికులు ప్రశ్నించారు. నీటి ప్రతి చుక్క విలు వైనదని చెప్పే అధికారులు, తమ కళ్ల ముందే తాగునీరు వృథా అవుతున్నా ఏం చేస్తున్నారని వారు అన్నారు. ప్రజల నుంచి జరిమానాలు వసూలు చేయడంపై చూపుతున్న శ్రద్ధను, ప్రజాధనంతో ఏర్పాటు చేసిన నీటి వనరుల పరిరక్షణపై ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి బోరు నుంచి నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకో వడంతోపాటు, ఈ నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని హిమా యత్‌నగర్ వార్డు ప్రజలు డిమాండ్ చేశారు.

భూదాన్ భూమిలో నిర్మాణాలు నిలిపివేత

ఇళ్ల నిర్మాణాల నిలిపివేతకు మౌఖిక ఆదేశాలు

మన తెలంగాణ/మాడ్గుల: గురువారం మన తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన వార్తపై రెవెన్యూ అధికారులు స్పందించారు. మాడ్గుల మండల పరిధిలోని ఇర్విన్ రెవెన్యూ సర్వే నంబర్ 339లోని 3.36 ఎకరాల భూదాన్ భూమిలో రెడ్డిపురం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు వచ్చిన వార్తను పత్రిక వెలుగులోకి తెచ్చింది.ఈ కథనంపై స్పందించిన తహసీల్దార్ వినయ్ సాగర్.. ఇన్‌చార్జి ఆర్ఐ యాదయ్య, గ్రామ పాలనాధికారి కృష్ణలను క్షేత్రస్థాయి పరిశీలనకు పంపించారు. ఆ భూదాన్ భూమిలో నిర్మాణాలు జరుగుతున్నట్లు గుర్తించి తహసీల్దార్‌కు నివేదిక అందించినట్లు అధికారులు తెలిపారు. దీంతో ఇళ్ల నిర్మాణాలను నిలిపివేయా లని తహసీల్దార్ మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.


మోడల్ స్కూల్‌లో వివక్ష

ప్రిన్సిపల్‌పై విచారణకు బీజేపీ డిమాండ్

మన తెలంగాణ/మహేశ్వరం: మహేశ్వరం తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఎస్టీ విద్యార్థుల పట్ల కుల వివక్ష చూపినట్లు వచ్చిన ఆరోపణలపై బీజేపీ గిరిజన మోర్చా నాయకులు ప్రిన్సిపాల్ గోపితో చర్చించారు. ఆరోపణలపై విచారణ జరిపి, నిజమని తేలితే తగిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. మహేశ్వరం మండల బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షుడు అంగోత్ కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో నాయకులు పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోపితో ముఖాముఖి చర్చ జరిపారు. విద్యార్థులను తరగతి గది నుంచి బయటకు పంపించిన ఘటనపై తమకు జరిగిన విషయా లను విద్యార్థులు వివరించి, వివక్షకు గురైనట్లు తెలిపారని నాయకులు పేర్కొ న్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి నిజానిజాలను తెలుసుకునేందుకు ప్రిన్సి పాల్‌తో చర్చించినట్లు తెలిపారు. విద్యాసంస్థలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసే పవిత్రమైన ప్రదేశాలని నాయకులు అన్నారు. అలాంటి చోట కులం, మతం, సామాజిక నేపథ్యం ఆధారంగా ఎలాంటి వివక్షకు తావుండకూ డదని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థికి సమాన గౌరవం, సమాన హక్కులు, న్యాయమైన విద్యావకాశాలు కల్పించడం పాఠశాల యాజమాన్యం బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే సంఘటనలు పునరా వృతం కాకుండా పాఠశాలలో సమానత్వంతో కూడిన వాతావరణం కల్పించా లని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై విద్యాశాఖ ఉన్నతాధికారులు, సంబంధిత ఎడ్యుకేషన్ ఆఫీసర్లు సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. ఆరోపణలు నిజ మని తేలితే ప్రిన్సిపాల్ గోపిపై తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, భవిష్య త్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీవైం జిల్లా ఉపాధ్యక్షుడు ముసవత్ దేవేందర్ నాయక్, మండల గిరిజన మోర్చా అధ్యక్షుడు అంగోత్ కృష్ణ నాయక్, హస్మత్ నాయక్, నేనావత్ గోపాల్, రూప్‌సింగ్ నాయక్, రామావత్ హరిలాల్, మోతె యాదయ్య, వెంకటేష్ నాయక్, రామావత్ గోపీ నాయక్ తదితర పార్టీ సీని యర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాలిక మృతి ఘటనపై అధికారుల విచారణ

విచారణ తీరుపై స్థానికుల అనుమానం



మన తెలంగాణ/పరిగి: చిత్రజీ [ప్రైవేట్ ఆసుపత్రిలో బాలిక మృతి ఘటనపై గురువారం జిల్లా వైద్యా ధికారి విచారణ చేపట్టారు. అయితే విచారణ తీరుపై స్థాని కులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయిందని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహంతో ఆసుపత్రి ముందు వారు ఆందోళన చేశారు. ఈ ఘటనపై అధికారులు విచారణను నిష్పక్షపా తంగా, లోతుగా సాగిస్తారా అనే చర్చ స్థానికంగా మొదలైంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాలిక మృతి చెందడం, ఆ తర్వాత బంధువులు ఆందోళన చేయడంతో ఉద్రిక్తత నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణకు వచ్చిన జిల్లా వైద్యాధికారి ఆసుపత్రి రికార్డులు, చికిత్స వివరాలను ఏ మేరకు పరిశీలించారనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. అత్యవసర వేళల్లో అందించిన వైద్యం, రెఫర్ చేసిన విధానంలో లోపాలను గుర్తించారా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.[ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణ, అత్యవసర సేవల ప్రమా ణాలపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్థాని కులు కోరుతున్నారు. ఘటనలు జరిగినప్పుడు అధికారులు హడావుడి చేసి, ఆ తర్వాత చేతులెత్తేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క ఆసు పత్రిపై కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని వారు అంటున్నారు. [ప్రస్తుతం కూడా అదే జరుగుతోందని ఆరోపిస్తున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా నివేదికను ఉన్నతాధికారులకు ఎప్పుడు సమర్పిస్తారో, ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటారో అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

15 ఎకరాల పంట దగ్ధం

రూ.12 లక్షల నష్టం



మన తెలంగాణ/పరిగి: వికారా బాద్ జిల్లా పరిగి మండలం పరిధి లోని లఖ్నాపూర్‌లో పంట పొలాల్లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పలు రైతులకు చెందిన 15 ఎకరాల్లో మొక్కజొన్న, కంది పంటలు పూర్తిగా దగ్ధమయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. లఖ్నాపూర్ సమీపంలోని పక్క పొలం నుంచి మంటలు వ్యాపించాయి. దీంతో రైతు అంజిలయ్యకు చెందిన మొక్క జొన్న పంట పొలం పూర్తిగా దగ్ధమైంది. దీంతో ఆయనకు దాదాపు రూ.10 లక్షలు, పక్క పొలంలోని భేరి నాగరాజుకు రూ.2 లక్షల నష్టం వాటిల్లింది. బాధితులు కన్నీరు పెట్టారు. స్థానికులు వెంటనే ఫైర్ ఇంజన్‌కు ఫోన్ చేశారు. పరిగిలో ఫైర్ ఇంజన్ అందుబాటులో లేకపోవడంతో వికారాబాద్ నుంచి ఫైర్ ఇంజన్ వచ్చింది. అప్పటికే మంటలు అంటుకున్న మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైంది. అప్పు చేసి పండించిన పంటలు దగ్ధం కావడంతో మరింత అప్పుల పాలయ్యామని బాధిత రైతులు కన్నీరు పెట్టారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థికంగా నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలని కోరారు.

కెనరా బ్యాంక్
అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ హైదరాబాద్ (డి.పి.కోడ్ : 2752),
హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, 10-3-163 & 10-3-163/ఎ, ప్లాట్ నం.85,
రైల్ నిలయం ప్రక్కన, ఎస్.డి. రోడ్డు, సికింద్రాబాద్- 500026.
ఇ-మెయిల్ : cb2752@canarabank.com

Ref: 2752/2026-27/SL/TKANTHARAO/01 **అమ్మకపు ప్రకటన** Date: 13.11.2026

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6) మరియు 9(1)లోని నిబంధనతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకపు కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టగా దిగువ తెలిపిన కెనరా బ్యాంక్, కారిగూడ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి ద్వారా నిర్మాణాత్మకంగా స్వాధీనము చేసుకోబడినది మరియు ఫోలోఅప్ కొరకు ప్రస్తుతం కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎం బ్రాంచ్, బదిలీ చేయబడి కెనరా బ్యాంక్, హోమాజ్‌గూడ-2 బ్రాంచ్ వారికి చెందిన బకాయిలు మొత్తం తేదీ: **30.06.2026** నాటికి రూ.**47,57,747.02** (రూపాయలు నలభై ఏడు లక్షల యాభై ఏడు వేల ఏడు వందల నలభై ఏడు మరియు పైసలు రెండు మాత్రమే) నుంచి తదుపరి వడ్డీ, ఛార్జీలు. రుణగ్రహీత & తనఖాదారు 1) బి. కాంతారావు తండ్రి బి. సింహాద్రి, మరియు సహ-రుణగ్రహీత (ఎ) శ్రీమతి బి. సావిత్రి భర్త బి. కాంతారావు మరియు (బి) శ్రీ బి. హనుమ్ తండ్రి బి. కాంతారావు నుండి రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉందో ఏది ఎలా ఉందో మరియు ఏదైనా ఎలా ఉందో అది అలాగే" ప్రాతిపదికన తేదీ : **23.12.2026**న అమ్మబడును.

ఇ-వేలము తేది & సమయం: 23.12.2026న ఉ.11.30 గం.ల నుండి మ. 12.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేంతవరకు ప్రతి ని 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
బయానా తేది : 21.12.2026 న సా.05.00 గం.లకు లేదా అంతకు ముందు ఆన్‌లైన్ ద్వారా (పోర్టల్ : https://baanknet.com/)

స్థిరాస్తి / వివరాలు మరియు షరతుల వివరణ:
జిహెచ్‌ఎంసి క్రింద మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ క్రింద అహ్మద్‌గూడ గ్రామంలో గల సిల్వర్‌ఓక్ హోమ్స్, ఫేజ్-2లోని సర్వే నం.లు 39 & 40లోని ప్లాట్ నం. 31 దక్షిణ భాగములో 86.10 చ.గ.లు మరియు ప్లాట్ నం. 32 ఉత్తర భాగముపై 52.91 చ.గ.లు మొత్తం విస్తీర్ణం 139.01 చ.గ.లు లేదా 116.22 చ.మీ.ల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 789.21 చ.అ.లతో నివాస ఇల్లు యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 31 ఉత్తర భాగము, దక్షిణం: ప్లాట్ నం. 32 దక్షిణ భాగము, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: పోరుగువారి భూమి. MODTD NO.2219/2023. CERSAI ASSET ID: 200083842752 CERSAI SECURITY INTEREST ID: 400082063274.

రిజర్వు ధర రూ.60,00,000/-, బయానా రూ.6,00,000/-, బిడ్డు పెంపుదల : రూ.1,00,000/-

అధీకృత అధికారితో ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఆస్తిని తేది: 21.12.2026న
ఉ.10.00 గం.ల మరియు సా.05.00 గం.లకు మధ్య తనిఖీ చేసుకొనవచ్చును.

* ఛార్జీకు తెలిసినంత వరకు తాకట్టు రుణభారములు లేవు. అయితే కాగోరు బిడ్డరు వారి బిడ్డు దాఖలు చేయుటకు ముందు ఆస్తిపై ప్రభారం చూసిచే/ క్లియరెన్స్/ పాక్షిక/ ఖాతాలకు సంబంధించి మరియు వేలము కొరకు ఉంచబడిన ఆస్తుల యొక్క తాకట్టు రుణభారములు, ప్రిలీభీస సంబంధించి వారి సొంత స్వతంత్ర విచారణ జరుపుకోవలసిందిగా సూచించబడుతున్నారు. ఆమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ సెక్యూర్డ్ అస్సెట్స్ పోర్టల్ : (www.canarabank.com)లో ఎలాంటి మేరన ఇ-వేలం ఏజన్సీస లేదా ఆస్తిన్ట్రిగల్ ఆసరల్ మేనేజర్ ఎఆర్‌ఎం బ్రాంచ్, కెనరా బ్యాంక్, ఫోన్ నెం. : 040-27725283/285/269/259 వారిని ఏ పని రోజులోనైనా కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును. వేలము విధానం : ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్.

వేలం సర్వీస్ ప్రొవైడర్ వివరములు : మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ baanknet సంప్రదించు నెం.లు : 8291220220,
E-mail: support.BAANKNET@psballiance.com, Website: Email: support.BAANKNET@psballiance.com. / support.ebkray@procure247.com)

తేది : 02.11.2026, ప్రదేశం : హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

RARE EARTH ENGINEERS LIMITED
(పూర్వపు పేరు మిడ్‌ల్యాండ్ పాలిమర్స్ లిమిటెడ్)
CIN: L42202TS1992PLC178971 | రిజిస్టర్డ్ కార్యాలయం: ప్లాట్ నం.1509, 15వ అంతస్తు, బ్లాక్-బి, ఏపిఐఐసి నరసింహ, AMB శరత్ సిటీ మాల్ ప్రక్కన, కొండాపూర్, గచ్చిబౌలి, హైదరాబాద్ - 500084, తెలంగాణ. ఇమెయిల్ ఐడి: midland.polymers@gmail.com
సంప్రదించు నెం.: +91 9281423746 | వెబ్‌సైట్ : www.midlandpolymers.com

2026-27 ఆర్థిక సంవత్సరపు 2వ అసాధారణ సర్వసభ్య సమావేశ నోటీసు మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం

రేర్ ఎర్త్ ఇంజినీర్స్ లిమిటెడ్ (పూర్వపు పేరు మిడ్‌ల్యాండ్ పాలిమర్స్ లిమిటెడ్) సభ్యుల 2026-27 ఆర్థిక సంవత్సరపు 2వ అసాధారణ సర్వసభ్య సమావేశం (EGM), సమావేశ నోటీసులో పేర్కొన్న అంశాలను చర్చించి నిర్ణయించుటకు, గురువారం, 10 డిసెంబర్ 2026న ఉ. 11.00 గంటలకు ("VC")/ఇతర ఆడియో విజువల్ సాధనాల ("OAVM") ద్వారా నిర్వహించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది. కంపెనీల యాక్ట్, 2013లోని సెక్షన్ 108తో చదువబడే కంపెనీల (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20 (సవరించబడినవి) మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్క్లోజర్ రిక్విర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44 (సవరించబడినవి) నిబంధనల ప్రకారం, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MCA) తన సర్కులర్ నెం.లు 3/2025 తేదీ 22.09.2025 మరియు 14/2020 తేదీ 8 ఏప్రిల్ 2020 ద్వారా, అలాగే కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ("MCA") తన జనరల్ సర్కులర్ నెం.09/2024 తేదీ 19.09.2024 మరియు సెబీ తన సర్కులర్ SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2024/133, తేదీ 3 అక్టోబర్ 2024 (ఇకపై సమష్టిగా "సర్కులర్లు"గా పేర్కొనబడును) ద్వారా, "వీడియో కాన్ఫరెన్స్ (VC) లేదా ఇతర ఆడియో విజువల్ సాధనాల (OAVM) ద్వారా అసాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించాలని సూచించింది, VC/OAVM ద్వారా అసాధారణ సర్వసభ్య సమావేశం ("EGM") నిర్వహించుటకు అనుమతించినవి. అందువల్ల, కంపెనీల యాక్ట్, 2013 ("యాక్ట్"), సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్విర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్") మరియు MCA సర్కులర్ల నిబంధనలకు అనుగుణంగా కంపెనీ EGMను VC/OAVM ద్వారా నిర్వహించుచున్నది.

12 మే 2020 నాటి సెబీ సర్కులర్లను అనుగుణంగా, కంపెనీ/డిపాజిటరీల వద్ద ఇమెయిల్ ఐడీలు నమోదై ఉన్న వాటాదారులందరికీ EGM నోటీసు ఎలక్ట్రానిక్ ప్రతులు 18.11.2026న పంపబడినవి. సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (CSDL) ద్వారా VC/OAVM విధానంలో AGM కు హాజరయ్యే సదుపాయం సభ్యులకు కల్పించబడుతుంది. సభ్యులు www.evotingindia.com లో ఈ సదుపాయాన్ని పొందవచ్చును. కంపెనీల యాక్ట్, 2013లోని సెక్షన్ 108 మరియు సెబీ (LODR) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44 ప్రకారం, AGM నోటీసులో పేర్కొన్న అన్ని తీర్మానాలపై సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (CSDL) ఎలక్ట్రానిక్ ఓటింగ్ వ్యవస్థ (రిమోట్ ఇ-ఓటింగ్) ద్వారా ఓటు వేసే సదుపాయాన్ని కంపెనీ కల్పించుచున్నది. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా, అలాగే AGM రోజున ఇ-ఓటింగ్ వ్యవస్థ ద్వారా సభ్యులు ఓటు వేసే సదుపాయాన్ని CDSL కల్పిస్తుంది. సభ్యులందరికీ ఈ క్రింది విషయాలను తెలియజేయడమైనది:

(i) EGM నోటీసులో పేర్కొన్న అంశాలపై ఎలక్ట్రానిక్ ఓటింగ్ ద్వారా నిర్ణయాలు తీసుకోవచ్చును.
(ii) రిమోట్ ఇ-ఓటింగ్ సోమవారం, 07.12.2026న ఉదయం 9.00 గంటలకు ప్రారంభమవుతుంది.
(iii) రిమోట్ ఇ-ఓటింగ్ బుధవారం, 09.12.2026న సాయంత్రం 5.00 గంటలకు ముగుస్తుంది.
(iv) ఎలక్ట్రానిక్ విధానంలో లేదా EGMలో ఓటు వేయటకు అర్హతను నిర్ణయించే కట్-ఆఫ్ తేదీ 03.12.2026.
(v) AGM నోటీసు పంపిన తరువాత కంపెనీ షేర్లను పొంది సభ్యులైన వ్యక్తులు, helpdesk.evoting@cdslindia.com కు అభ్యర్థన పంపి లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ పొందవచ్చును.
(vi) రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ సదుపాయం EGM జరుగుతున్నప్పుడు కూడా అందుబాటులో ఉంటుందని సభ్యులు గమనించవలెను. VC ద్వారా EGMకు హాజరై, తీర్మానాలపై రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా లేదా ఇతర విధంగా ఓటు వేయని సభ్యులు EGMలో ఇ-ఓటింగ్ వ్యవస్థ ద్వారా ఓటు వేయటకు అర్హులు. EGM కు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు కూడా EGMకు హాజరు కావచ్చును. అయితే, వారు మరల ఓటు వేయటకు అర్హులు కారు.
(vii) ఇ-మెయిల్ చిరునామా నమోదు చేసుకోని సభ్యులు, EGM నోటీసును పొందుటకు తమ ఇమెయిల్ చిరునామాలను డిపాజిటరీలు/కంపెనీరిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అయిన ఫూర్వా షేర్‌రిజ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ వద్ద నమోదు చేసుకోవలసిందిగా కోరడమైనది.
(viii) EGM నోటీసు కంపెనీ వెబ్‌సైట్ https://midlandpolymers.com/Investor/MiscFiles/EGM%20Notice%20Final_17-11-2026.pdf లో, స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com లో మరియు CDSL వెబ్‌సైట్ www.evotingindia.com లో కూడా అందుబాటులో ఉన్నది.
(viii) సందేహాలు ఉన్న సభ్యులు www.evotingindia.com లోని డౌన్‌లోడ్స్ విభాగంలో అందుబాటులో ఉన్న సభ్యుల కోసం తరచుగా అడిగే ప్రశ్నలు (FAQs), వాటాలపరంగా ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ను చూడవచ్చును లేదా హైదర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ నాగభైరు సుబ్బారావును సంప్రదించవచ్చును. రిమునామా: ప్లాట్ నెం. 1509, 15వ అంతస్తు, బ్లాక్-బి, ఏపిఐఐసి నరసింహ, AMB శరత్ సిటీ మాల్ ప్రక్కన, కొండాపూర్, గచ్చిబౌలి, హైదరాబాద్-500084, తెలంగాణ. ఇమెయిల్ ఐడీ: midland.polymers@gmail.com. టెలిఫోన్: 9281423746.

బోర్డు కోసం మరియు బోర్డు తరపున
రేర్ ఎర్త్ ఇంజినీర్స్ లిమిటెడ్
(పూర్వపు పేరు మిడ్‌ల్యాండ్ పాలిమర్స్ లిమిటెడ్)
సం/-
నాగభైరు సుబ్బారావు
వైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ / (DIN: 05300681)

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 19.11.2026

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హోమ్ లోన్ సెంటర్ - హిమాయత్‌నగర్,
హోమ్ లోన్ సెంటర్ - హిమాయత్‌నగర్, 2వ అంతస్తు, సిసిపిఎల్ స్టెర్లింగ్ జల్లింగ్,
హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029. ఇమెయిల్: sbi.17894@sbi.co.in

అనుబంధము-IV A (రూల్ 8(6) లోని నిబంధనలను చూడుము)

ఆస్తి ఇ-వేలం అమ్మకం కోసం బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) తో నిబంధనలతో చదువబడుతూ బ్యాంకుకు కుదవపెట్టిన / తనఖాపెట్టిన స్థిరాస్తి అమ్మకం.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/ హామీదారులు/ తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ఛార్జ్ చేయబడిన వాటిని సెక్యూర్డ్ క్రెడిటార్‌గా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి ద్వారా **నిర్మాణాత్మకంగా** స్వాధీనం చేసుకొని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తము **తేదీ : 19.11.2026** నాటికి **రూ.99,19,002/-** (రూపాయలు తొంభై తొమ్మిది లక్షల పంతొమ్మిది వేల రెండు మాత్రమే) + అంగీకార రేటు వంతున వడ్డీ మరియు అనుషంగిక వ్యయములు, ఖర్చులు, ఛార్జీలు, చిగిరాలతో **శ్రీమతి మంద నిర్మల జోస్తి భర్త శ్రీ మంద జయ రాజ & శ్రీ మంద జయ రాజ తండ్రి శ్రీ మంద రామారావు**, ప్లి.నం.16-11-20/6/3, ప్లాట్ నం. 302, విజన్‌కి అపార్ట్‌మెంట్స్, సబ్‌ఏ నగర్ కాలనీ, సాయిబాబా దేవాలయం ప్రక్కన, మలక్‌పేట, అంబర్‌పేట, హైదరాబాద్-500036. **ఖాతా నెం: 38881078788, 38909654361** వారి నుండి రాబట్టుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏది ఎలా ఉందో" "ఆది అలానే" "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన" 09.12.2026** న అమ్మబడును.

ఆస్తి వివరణ: ప్లాట్ నెం.28లో నిర్మించిన నివాస గృహంలోని మొత్తం భాగం, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, అన్నారెడ్డి హయత్‌నగర్ గ్రామంలోని సాయి మాధవ్ ఎన్‌క్లేవ్‌లో, సర్వే నెం. 137 మరియు 138లో ఉన్న, 233 చదరపు గజాలు లేదా దానికి సమానమైన 194.78 చదరపు మీటర్ల విస్తీర్ణం గల, 1825 చదరపు అడుగుల నిర్మిత ప్రాంతం (ఆర్.సి.సి పైకప్పుతో) కలిగిన ఆస్తి, జి.హెచ్.ఎం.సి, హయత్‌నగర్ సర్కిల్, వార్డ్ నెం. 4, బ్లాక్ నెం. 11 పరిధిలో, హయత్‌నగర్ సబ్-డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ క్రింద ఉంది మరియు దీని సరిహద్దులు:- ఆస్తి యొక్క సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 29, దక్షిణం: పొరుగు ప్లాట్లు, తూర్పు: ప్లాట్ నెం. 39, పడమర: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు.

ఆస్తి ఐడీ : SBIN1789403

రిజర్వు ధర	బయానా	బిడ్డు పెంపుదల	వేలం తేది	వేలం సమయం
రూ. 68,63,000/-	రూ. 6,86,300/-	రూ. 25,000/-	09-12-2026	ఒక్కొక్క దాని కొరకు ప్రతి 10 నిమి అపరిమిత పొడింపు ఫ్రతి తో మ||12.00గం.ల నుండి మ||03.00గం.ల వరకు

ఆస్తి తనిఖీ తేది & సమయం : 07.12.2026 వరకు ముందస్తు అనుమతితో ఉ.11.00 గంటల నుండి సా.04.00 గంటల మధ్య
**బయానా రాశులకు తేది : బయానాను 08.12.2026 న సా.04.00 గం.లలోగా తప్పన